క్లుప్తంగా

స్నాతకోత్సవానికి కేంద్ర మంత్రికి ఆహ్వానం


కేంద్రమంత్రికి ఆహ్వాన పత్రికను అందిస్తున్న వీసీ కృష్ణమూర్తి

తిరుపతి సిటీ: జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ఈ నెల చివరిలో జరిగే స్నాతకోత్సవానికి హాజరు కావాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌ను ఢిల్లీలో శుక్రవారం వర్సిటీ వీసీ జీఎస్‌ఆర్ కృష్ణమూర్తి కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అదేవిధంగా గత మాసం 23వ తేదీన జరిగిన ఉత్కళ పీఠం రజతోత్సవానికి వర్చువల్ విధానంలో పాల్గొని సందేశం అందించినందుకు ఈ సందర్భంగా వీసీ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. మంత్రిని కలసిన వారిలో ఉత్కళ పీఠం డైరెక్టర్ డాక్టర్ జ్ఞానరంజన్ పండా ఉన్నారు.

శివాలయంలో పోటు గది ప్రారంభం

తిరుపతి కల్చరల్: మంచినీళ్లగుంట శివాలయంలో కార్పొరేటర్ ఆదిలక్ష్మి కుమారుడు సాయి జ్ఞాపకార్థం భక్తుల కోరిక మేరకు రూ.3 లక్షలతో నూతనంగా నిర్మించిన పోటు గదిని శుక్రవారం కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సీకే.రేవతి, శైలజ, వైఎస్‌ఆర్ సీపీ నేతలు ఊటగుంట మోహన్, దినేష్, శీను, మధు, చాను పాల్గొన్నారు.

జోయాలుక్కాస్‌లో ఘనంగా మహిళా దినోత్సవం


కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులు

తిరుపతి కల్చరల్: ప్రకాశం రోడ్డులోని జోయాలుక్కాస్ జ్యువెలరీ షోరూంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య మహిళా కార్మికులచే కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారికి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జోయాలుక్కాస్ జ్యువెలరీ షోరూం మేనేజర్ శ్రీజేష్, అసిస్టెంట్ మేనేజర్ చలపతి, సీఆర్‌వో జాహన్సీ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు ప్రధాని చర్యలు తీసుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న గిరిధర్ మాదిగ

తిరుపతి కల్చరల్: అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేపడుతామని 2014లో ప్రధాన మోదీ హామీ ఇచ్చారని, పదేళ్లు గడుస్తున్నా చర్యలు చేపట్టలేదని ఎంఆర్‌పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గిరిధర్ మాదిగ తెలిపారు. ఇప్పటికైనా ప్రధాని మోదీ ఎస్సీ వర్గీకరణ సాధనకు చొరవ చూపి మాదిగల అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని ఎస్సీ వర్గీకరణ సాధనకు కృషి చేసి యావత్ మాదిగల సంక్షేమాన్ని కాంక్షించాలని కోరారు. ఎంఆర్‌పీఎస్ నేతలు వరదరాజులు, సుబ్బయ్య మాదిగ, వినోద్‌కుమార్, హితేంద్రసాయి, వెంకటముని, ప్రశాంతి, మురళి పాల్గొన్నారు.

స్పార్క్ విజేతగా అక్షిత


అక్షితను అభినందిస్తున్న కళాశాల సంచాలకులు

తిరుపతి సిటీ: ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాలలో గురువారం స్పార్క్–24 పేరిట స్పీచ్ కాంపిటీషన్స్ నిర్వహించారు. ఈ పోటీలలో డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 150 మంది పాల్గొన్నారు. ఇందులో 17 మంది ఫైనల్‌కు చేరుకోగా అందులో డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతున్న అక్షిత ప్రథమ బహుమతిగా రూ.5వేలు గెలుచుకున్నారు. ద్వితీయ బహుమతి కింద రూ.3 వేలు బీబీఏ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని రుక్సానా గెలుచుకున్నారు. బీఎస్సీ సెకండియర్ విద్యార్థి శ్రావణి తృతీయ బహుమతి రూ.1000 దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సంచాలకులు గిరిధర్, విశ్వనాథ్ పాల్గొని బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

జగన్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట


పద్మావతి మహిళావర్సిటీలో ప్రతిభ చూపిన మహిళా మూర్తుల విగ్రహావిష్కరణ


వీసీ భారతి, మేయర్ శిరీష తదితరులను సత్కరిస్తున్న టీటీడీ చైర్మన్ భూమన

- సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లోకి మహిళలు
- టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి తుడా: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం ఇచ్చి పెద్దపీట చేసిందని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీ కూడలి విస్తరణ, ఫ్రీ లెఫ్ట్, వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు నిలువెత్తు నిదర్శనంగా ఏర్పాటు చేసిన విగ్రహాలను ఆయన ఆవిష్కరించారు. మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆయన నగర మేయర్ డాక్టర్ శిరీష మహిళావర్సిటీ వీసీ భారతి, కమిషనర్ అదితి సింగ్, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్‌రెడ్డి, ముద్ర నారాయణతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి మాట్లాడుతూ అర్ధ దశాబ్దంగా మహిళ సాధికారత గురించి రాజకీయ నాయకులు హామీలు ఇస్తూ వస్తున్నారే తప్ప ఆ దిశగా ఏ ఒక్కరూ చర్యలు తీసుకోలేదన్నారు. అయితే సీఎం జగనన్న ప్రభుత్వంలో మహిళలు సాధికారత సాధించారని ఆయన చెప్పారు. మహిళలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ అంశాల్లో అత్యధిక ప్రాధాన్యం కల్పించిన చరిత్ర సీఎం జగన్‌కి మాత్రమే దక్కుతుందన్నారు. నగర మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ సీఎం జగనన్న మహిళల అభ్యున్నతి కోసం రాజీలేని నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు. ఎనిమిది రంగాల్లో అత్యున్నత ప్రతిభ కనబరిచిన మహిళలకు నిదర్శనంగా మహిళా యూనివర్సిటీ – ఉప్పరపల్లి కూడలి వద్ద మహిళా మణుల విగ్రహాలను అభివృద్ధి చేశామన్నారు. డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ తిరుపతి నగరంలో నవరత్న పథకాలు, జగనన్న కల్పించిన అవకాశాలను అందుపుచ్చుకొని ఎన్నో కుటుంబాలు ఉన్నతంగా అభివృద్ధిని సాధించాయన్నారు. నారీమణులకు సత్కారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి నగర మేయర్ డాక్టర్ శిరీష, మహిళా యూనివర్సిటీ వీసీ భారతి, కమిషనర్ అదితి సింగ్, రిజిస్ట్రార్ రజినిలను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్‌ఆర్ సీపీ నాయకురాలు గీతా యాదవ్‌ను ఆయన సత్కరించారు. అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ తిరుమాలిక మోహన్, మున్సిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, డీఈ మహేష్, నాయకులు డిష్ చంద్ర, తిమ్మారెడ్డి, మబ్బు నాదముని రెడ్డి, పడమటి కుమార్, మాకం చంద్ర, రెడ్డిరాణి, అమరనాథ్‌రెడ్డి, ఆమోస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా శివరాత్రి పూజలు


శ్రీఅన్నపూర్ణ సమేత ఈశానేశ్వర నవలింగ క్షేత్రంలో ప్రత్యేక అభిషేకాలు


ప్రత్యేక అలంకారంలో శ్రీఈశానేశ్వర స్వామివారు

తిరుపతి కల్చరల్: మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా తిరుపతి నగరంలోని శ్రీకపిలేశ్వర స్వామి, మంచినీళ్ల గుంట వద్దనున్న అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి, తిరుపతి మంగళం తిరుమలనగర్‌లో ఉన్న శ్రీఅన్నపూర్ణ సమేత ఈశానేశ్వర స్వామి నవలింగక్షేత్రం, దేవేంద్ర థియేటర్ సమీపంలోనున్న శ్రీకల్యానాంబిక నీలకంఠ స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శ్రీకపిలేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి వేడుకలు శుక్రవారం అత్యంత వేడుకగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. వివిధ రకాల పుష్పాలతో సర్వాంగసుందరంగా అలంకరించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం 7 నుంచి 9 గంటల వరకు భోగితేరు ఊరేగింపు నిర్వహించారు. సర్వాంగసుందర రూపులై శ్రీసోమస్కందమూర్తి సమేత శ్రీకామాక్షి అమ్మవారు భోగితేరులో కొలువై ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. శ్రీకపిలేశ్వరస్వామి వారికి అత్యంత ప్రీతిపాత్రమైన నంది వాహనంపై శుక్రవారం రాత్రి శ్రీకామాక్షి సమేత శ్రీకపిలేశ్వరస్వామి ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. శ్రీకపిలేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహా శివరాత్రి మరుసటి రోజైన శనివారం సాయంత్రం 6 నుంచి రాత్రి 7 గంటల వరకు శివపార్వతుల కల్యాణ మహోత్సవం వేడుకగా జరుగనుంది. మంచినీళ్ల గుంట వద్దనున్న అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి, శ్రీశారదాదేవి ఆలయంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త రాళ్లపల్లి రామమూర్తి, ప్రధాన అర్చకుడు వై.సూర్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

కల్కి భగవాన్ పిటిషన్ కొట్టివేతపై హర్షం


సమావేశంలో మాట్లాడుతున్న ఏపీ హేతువాద సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నార్ని వెంకటసుబ్బయ్య

తిరుపతి కల్చరల్: కల్కి భగవాన్ పిటిషన్‌ను కోర్టు కొట్టివేయడాన్ని స్వాగతిస్తున్నామని ఏపీ హేతువాద సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నార్ని వెంకటసుబ్బయ్య తెలిపారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. కల్కి భగవాన్ పేరుతో విజయకుమార్ ప్రభుత్వ భూములు, వందలాది ఎకరాల డీకేటీ భూములు, అటవీశాఖ భూములను ఆక్రమించి వరదయ్యపాలెం వద్ద ఆశ్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. దీనికి వ్యతిరేకగంగా కల్కి భగవాన్ పిటిషన్‌ను గత జనవరి 10వ తేదీన కొట్టి వేసి ఆశ్రమ యాజమాన్యాన్ని ప్రాసిక్యూట్ చేయాలని తీర్పు చెప్పడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కోర్టు తీర్పు ఇచ్చి రెండు నెలలు గడుస్తున్నా ప్రభుత్వ అధికారులు ఆశ్రమ భూమిని స్వాధీనం చేసుకోకపోవడం సమంజసం కాదన్నారు. ఆశ్రమాల పేరుతో దొంగ బాబాలు పుట్టుకొస్తూ, దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ తక్షణం స్పందించి ఆశ్రమ యాజమాన్యాన్ని ప్రాసిక్యూట్ చేసి, ఆశ్రమ భూములను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఏపీ హేతువాద సంఘం ప్రతినిధులు డి.కోటేశ్వరరావు, రాంమూర్తిరెడ్డి పాల్గొన్నారు.

మహిళా పక్షపాతి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి


మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించుకుందామంటూ నినదిస్తున్న ముస్లిం మహిళలు

తిరుపతి కల్చరల్: రాష్ట్రంలో మహిళల అభ్యున్నతిని కాంక్షిస్తూ వారికి సంక్షేమ ఫలాలు అందిస్తూ వారి పక్షపాతిగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని ఖాద్రీ పీఠాధిపతి సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రీ తెలిపారు. ఖాద్రీ పీఠాధిపతి సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రీ, ఈద్గా అధ్యక్షుడు ఖాదర్‌బాషా ఆధ్వర్యంలో ఖాద్రీ పీఠంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మహిళలను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించుకుంటామని ముస్లిం మహిళలు ఈ సందర్భంగా మద్దతు తెలిపారు. వైఎస్‌ఆర్ సీపీ మైనారిటీ విభాగం అధ్యక్షుడు షేక్ గఫూర్, షేక్ మన్సూర్, షేక్ మొహమ్మద్ పాల్గొన్నారు.

జ్యోతిర్లింగేశ్వర ఆలయంలో శివరాత్రి వేడుకలు


అన్నదానం నిర్వహిస్తున్న ఆలయ సిబ్బంది

తిరుపతి గాంధీరోడ్: రేణిగుంట మండలంలోని వెదుళ్ల చెరువు గ్రామంలో వెలసిన పురాతన ఓంకార జ్యోతిర్లింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు వైభవంగా మొదలయ్యాయి. 30 అడుగుల మహా శివలింగాన్ని భక్తులు అభిషేకించి మొక్కులు తీర్చుకున్నారు. శుక్రవారం మహా శివరాత్రి సందర్భంగా తెల్లవారు జామున విశేష అభిషేక పూజలు నిర్వహించారు. తిరుపతి రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లకు సారె సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఆలయ ధర్మకర్తలు కృష్ణయ్య స్వామి, చంద్రశేఖర్ స్వామి, రఘురామారెడ్డి, కొండె చెంగారెడ్డి, తొండమనాటి సుబ్రమణ్యం రెడ్డి, బాబు శ్రీనివాస్, సురేష్ స్వామి, భక్తులు పాల్గొన్నారు.

సుజాతకు సన్మానం


సుజాత దంపతులకు సత్కారం

తిరుపతి తుడా: సంఘ సేవకురాలు సుజాతను మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానికులు ఘనంగా సత్కరించారు. నిత్యం అభాగ్యులకు అండగా నిలుస్తూ వారి బాగోగులు చూస్తూ ఉండడంతో స్థానికులు, వైఎస్‌ఆర్ సీపీ నాయకులు కదిరి రాజేంద్ర, రాధాకృష్ణ, మనీష్ గుప్త, హేమచంద్ర, రవి, యుగంధర్ పాల్గొన్నారు.

హరహర మహాదేవ.. శంభో శంకర


జంబుకేశ్వర స్వామికి పట్టువస్త్రాలను తీసుకువస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి


దుర్గసముద్రంలో పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

- తలకోన శ్రీసిద్ధేశ్వరుని సన్నిధిలో ఎమ్మెల్యే చెవిరెడ్డి దంపతులు
- కుటుంబ సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి

తిరుపతి రూరల్: భక్తుల శివనామ స్మరణతో శివాలయాలు మార్మోగాయి. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అన్ని శైవ క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి పరమ శివుని దర్శించుకున్నారు.

ప్రతి ఏటా మహా శివరాత్రి పర్వదినా ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి శివాలయాకు పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది కూడా సంప్రదాయాన్ని కొనసాగించారు. తలకోన శ్రీసిద్ధేశ్వర స్వామి ఆలయాన్ని శుక్రవారం ఉదయం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. తిరుపతి నుంచి తలకోన చేరుకున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబ సభ్యులకు ఆలయ పాలక మండలి సభ్యులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయం నుంచి తీసుకు వెళ్లిన పట్టువస్త్రాలను స్వామివారికి అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు స్వామి, అమ్మవార్ల దర్శనం చేయించారు. ఆలయం వెలుపలకు వచ్చిన ఎమ్మెల్యే చెవిరెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి అక్కడి మహిళలు భక్తితో తయారు చేసుకుని వచ్చిన ప్రసాదాలు ఇవ్వడంతో ఆనందంగా స్వీకరించారు.

తిరుపతి రూరల్ మండలంలో...

మహా శివరాత్రి వేడుకలు చంద్రగిరి నియోజకవర్గంలో అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి శైవ క్షేత్రాలను దర్శించారు. కైలాసనాథ మనసా స్మరామి అంటూ పట్టు వస్త్రాలను సమర్పించారు. వేకువజామున తలకోన శ్రీసిద్ధేశ్వర స్వామి ఆలయాన్ని కుటుంబ సమేతంగా వెళ్లి దర్శించారు. అనంతరం తిరుపతి రూరల్ మండల పరిధిలో పైడిపల్లి లింగేశ్వర స్వామి, సి.గొల్లపల్లిలో ప్రసన్న పార్వతి సమేత శ్రీ నీలకంఠేశ్వర స్వామిని, మల్లంగుంట శ్రీరామ నందీశ్వర స్వామిని, చిగురువాడ స్వర్ణముఖి శివాలయం, దుర్గ సముద్రంలో స్వయంభూ నాగలింగేశ్వర స్వామిని, సాయినగర్ లలో వెలసిన శివాలయాలను దర్శించారు. అంతకుముందు పట్టు వస్త్రాలతో ఆలయాలకు చేరుకున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. దర్శన ఏర్పాట్లు చేశారు.

మైక్ సెట్ లు అందజేత...

తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సందర్శించిన శివాలయాలకు రూ.30 వేలు విలువ చేసే మైక్‌సెట్‌లను అందజేశారు. పల్లెల్లో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించడమే కాకుండా భక్తితత్వాన్ని అలవర్చేందుకు శ్రీకారం చుట్టామని తెలిపారు. మైక్‌సెట్‌లు అందుకున్న ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు. పైడిపల్లిలో మాస్టర్ సీవీవీ యోగా ఆశ్రమం భవన ప్రారంభోత్సవానికి తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి హాజరయ్యారు. ఆశ్రమం ఎండీ సరోజినీ, నిర్వాహకులు పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డిని విమర్శిస్తే ఖబడ్దార్

తిరుపతి కల్చరల్: సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి మచ్చలేని నేతగా ప్రజల మన్ననలు అందుకుంటున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కేవలం వార్డు సభ్యుడిగా కూడా గెలవలేని టీడీపీ నేత నారా లోకేష్ విమర్శించడం దుర్మార్గమని, మరో సారి మంత్రిని విమర్శిస్తే చూస్తూ ఊరుకోం ఖబడ్దార్ అని వైఎస్‌ఆర్ సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మల్లారపు మధు ఒక ప్రకటనలో హెచ్చరించారు. నిన్న హిందూపురం సభలో మాట్లాడుతూ తమ పార్టీ అధికారంలోకి వస్తే మంత్రి పెద్దిరెడ్డిని అరెస్ట్ చేస్తామని చెప్పడం దిగజారుడుతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి మంత్రి పెద్దిరెడ్డి బాటలు వేస్తున్నారని తెలిపారు. కనీస రాజకీయ పరిజ్ఞానం లేకుండా మంత్రిపై విమర్శలు చేయడం హేయమన్నారు.

చరిత్ర చెప్పుకునేలా రహదారుల నిర్మాణం


100 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డును పరిశీలిస్తున్న టీటీడీ చైర్మన్‌భూమన

తిరుపతి తుడా: తిరుపతిలో చేపట్టిన రహదారుల అభివృద్ధిని చరిత్ర చెప్పుకుంటుందని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి అన్నారు. ప్రారంభానికి సిద్ధంగా ఉన్న 100 అడుగుల కుల శేఖర ఆళ్వార్, తిమ్మినాయుడుపాలెం 80 అడుగుల గోదాదేవి రహదారులను టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి, నగర డిప్యూటీ మేయర్, వైఎస్‌ఆర్ సీపీ తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. టీటీడీ చైర్మన్ మాట్లాడుతూ రహదారుల అభివృద్ధిలో భూమన అభినయ్‌రెడ్డి చొరవ అభినందనీయమని కొనియాడారు. డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ నగరంలో అవసరం ఉన్న మేరకు లింక్ రోడ్లు కనెక్టివిటీ రోడ్లు కూడా విస్తరణ పెద్ద ఎత్తున చేపట్టామన్నారు.

జ్ఞాన సంపదకు నిలయం పుస్తకం



నూతన హాస్టల్ భవనాన్ని ప్రారంభిస్తున్న టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి , కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు, అధ్యాపకులు

- విద్యార్థులు చెడుకు దూరంగా పుస్తకానికి దగ్గర కావాలి
- రాజకీయ సిఫారసులకు తావులేకుండా ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతి
- గతంలో తన హయాంలోనే ఉచిత భోజన సౌకర్యం
- ఎస్వీడబ్ల్యూలో రూ.14 కోట్లతో హాస్టల్ భవనం ప్రారంభించిన టీటీడీ చైర్మన్ భూమన

తిరుపతి సిటీ: విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలంటే పుస్తక పఠనం అవసరమని, జ్ఞాన సంపదకు నిలయం పుస్తకాలేనని టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి పేర్కొన్నారు. స్థానిక పద్మావతి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నూతనంగా నిర్మించిన హాస్టల్ భవనాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థినుల వసతి కోసం రూ.14 కోట్లతో ఆదునిక వసతులతో నాలుగు అంతస్తుల భవనాన్ని నిర్మించామన్నారు. దీంతో 672 మంది విద్యార్థినులకు అదనపు వసతి కల్పించేందుకు వెసులుబాటు కలిగిందన్నారు. ఇందులో 112 గదులు, 5 స్టడీ రూమ్‌లు, 105 వాష్‌రూమ్‌లు ఉన్నాయన్నారు. టీటీడీ విద్యాసంస్థలలో చదువుకుంటూ హాస్టల్ వసతి కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి త్వరలో తన హయాంలోనే వసతి సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. టీటీడీ సంస్థలలో పేద, మధ్య తరగతి విద్యార్థులే చదువుతున్నారని, ఇక రాజకీయ సిఫారసులకు తావు లేకుండా హాస్టల్ వసతి కల్పిస్తామన్నారు. గతంలో టీటీడీ చైర్మన్‌గా ఉన్నప్పుడు టీటీడీ విద్యాసంస్థలలో వసతి పొందిన విద్యార్థులకు ఉచిత భోజన వసతి కల్పించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు చెడుకు దూరంగా ఉంటూ పుస్తకానికి దగ్గర కావాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆయన విద్యార్థినులకు, అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన భవన ప్రాంగణంలో జేఈఓ వీరబ్రహ్మంతో కలసి ఆయన మొక్కలు నాటి, హాస్టల్ గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ ఎం.భాస్కర్‌రెడ్డి, చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, సీపీఆర్ఓ డాక్టర్ టి రవి, ఈఈ ప్రసాద్, ప్రిన్సిపల్ టి.నారాయణమ్మ, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు,

సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం


మాట్లాడుతున్న డైరెక్టర్ శివప్రసాదరెడ్డి

తిరుపతి రూరల్: నేటి సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమైనదని ఎస్పీడీసీఎల్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. తిరుపతిలోని ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో శుక్రవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డైరెక్టర్ శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ నేటి మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తూ దేశ అభివృద్ధికి తమ వంతు చేయూతను అందిస్తున్నారని తెలిపారు. మహిళా సాధికారత ద్వారానే దేశం అత్యున్నత శిఖరాలను అధిరోహిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్‌డీ సీజీఎం రమణాదేవి, పే ఆఫీసర్ గాయత్రి భాయి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ హేమలత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వాసవిలత, మాజీ అకౌంట్స్ ఆఫీసర్ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు లయన్స్ క్లబ్ సత్కారం


కార్మికులను సత్కరిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి గరుడాద్రి ఆర్గనైజేషన్ అధ్యక్షుడు మక్కిన భాస్కర్ ఆధ్వర్యంలో శుక్రవారం పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించి అభినందించారు. ఆర్‌ఎస్ మాడ వీధిలోని మున్సిపల్ కార్పొరేషన్ స్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి నగరంలో నిరంతరం శ్రమిస్తూ చక్కటి పారిశుధ్య పనులతో సేవలందిస్తున్న 20 మంది కార్మికులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనుపమ, శానిటరీ సూపర్‌వైజర్ చెంచయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఓంప్రకాష్, లయన్స్ క్లబ్ కోశాధికారి చక్రపాణి, కార్యదర్శి శంకర్, సభ్యులు చౌదరి, జయలక్ష్మి, తేజ, లియో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రోహిత్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

శివ భక్తులకు అన్నదానం



అన్నదానం చేస్తున్న చేగు లక్ష్మీనారాయణ తదితరులు

చంద్రగిరి: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వైఎస్‌ఆర్ సీపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు, రాయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అధినేత చేగు ప్రశాంత్‌గుప్తా తండ్రి, వ్యాపారవేత్త చేగు లక్ష్మీనారాయణ చేతుల మీదుగా శివ భక్తులకు శుక్రవారం అన్నదానం జరిపించారు. మండల పరిధిలోని ఐతేపల్లి సమీపంలోని ప్రముఖ శైవక్షేత్రం వాయులింగేశ్వర స్వామివారి ఆలయంలో సంప్రదాయాన్ని అనుసరించి మహాశివరాత్రి రోజున చేగు లక్ష్మీనారాయణ గుప్తా, ఎంపీటీసీ బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి ఆధ్వర్యంలో టీమ్ చేగు సభ్యులు 500 మంది భక్తులకు భోజనాలు వడ్డించారు. అంతకుముందు ఆలయంలో వేకువజామున మహాదేవుడు మూలవిరాట్టుకు రుద్రాభిషేకం జరిపించి, ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయంలో మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు.కార్యక్రమంలో టీమ్ చేగు సభ్యులు ఆది, జనార్ధన్, గురుమూర్తి రెడ్డి, విష్ణు, వినోద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహిళా కార్మికులకు దుస్తులు పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ ముదికుప్పం రూప, హరినాథ్‌రెడ్డి తదితరులు

చంద్రగిరి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మన సంస్కృతి సేవా ట్రస్ట్ ద్వితీయ వార్షికోత్సవాన్ని శుక్రవారం చంద్రగిరి పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, పంచాయతీ సర్పంచ్ ముదికుప్పం రూపరామ్మూర్తిను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆమె చేతుల మీదుగా పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్యారంగాల్లో అభివృద్ధి చెంది దేశాభివృద్ధిలో కీలక భూమిక పోషించాలన్నారు. దేశ సంస్కృతి సంప్రదాయాలకు మహిళలు అదర్శనమని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 33శాతం మహిళా రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకుని రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేశ్వరయ్య, సుబ్రమణ్యం యాదవ్, కడవేటి వెంకటముని, నరేష్ నాయుడు, దొరస్వామి తదితరులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం



మాట్లాడుతున్న డైరెక్టర్ శివప్రసాద్‌రెడ్డి

తిరుపతి రూరల్: నేటి సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమైనదని ఎస్పీడీసీఎల్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. తిరుపతిలోని ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో శుక్రవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డైరెక్టర్ శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ నేటి మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తూ దేశ అభివృద్ధికి తమ వంతు చేయూతను అందిస్తున్నారని తెలిపారు. మహిళా సాధికారత ద్వారానే దేశం అత్యున్నత శిఖరాలను అధిరోహిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్‌డీ సీజీఎం రమణాదేవి, పే ఆఫీసర్ గాయత్రి భాయి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ హేమలత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వాసవిలత, మాజీ అకౌంట్స్ ఆఫీసర్ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మైనర్ బాలికపై లైంగిక దాడి

పాకాల: మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన సంఘటన మండలంలోని మొగరాల పంచాయతీలో చోటు చేసుకుంది. శుక్రవారం అందిన సమాచారం మేరకు మొగరాల పంచాయతీలోని ఓ కాలనీలో 11 ఏళ్ల బాలికపై 30 ఏళ్ల వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు. అత్యాచారానికి పాల్పడ్డ వ్యక్తి ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. బాధితులు స్థానిక పోలీసులను ఆశ్రయించారు. సీఐ రాజగోపాల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

శివాలయాల్లో ప్రత్యేక పూజలు

రామచంద్రాపురం: మండలంలోని శైవక్షేత్రాల్లో శుక్ర వారం మహాశివరాత్రి పర్వదినం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అనుప్పల్లిలోని జన్మస్థల శివాలయంలో వెలసిన శివయ్యకు, రేకలచేనులో వెలసి న బుగ్గ మల్లేశ్వరస్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ క్రమంలోనే తుడా చైర్మన్, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి రాయలచెరువు కట్ట దగ్గర ఉన్న భవానీ సమేత శ్రీజలకంఠేశ్వరస్వామి పట్టువస్త్రాలను సమర్పించారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభాలతో స్వాగ తం పలికారు. అనంతరం ప్రత్యేక అర్చనలు చేసి తీర్థప్రసాదాలను అందజేశారు.

హరహర మహాదేవ.. శంభో శంకర

- శివనామ స్మరణతో మార్మోగిన శివాలయాలు..
- తలకోన శ్రీసిద్ధేశ్వరుని సన్నిధిలో ఎమ్మెల్యే చెవిరెడ్డి దంపతులు
- కుటుంబ సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి
- ప్రముఖ శివాలయాల్లో ఎమ్మెల్యే చెవిరెడ్డి ప్రత్యేక పూజలు



చంద్రగిరి నాగాలమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దంపతులు



బొప్పరాజు పల్లి వద్ద జంబుకేశ్వర స్వామికి పట్టువస్త్రాలను తీసుకువస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

తిరుపతి రూరల్: భక్తుల శివనామ స్మరణతో శివాలయాలు మార్మోగాయి. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అన్ని శైవ క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి పరమ శివుని దర్శించుకున్నారు.

ప్రతి ఏటా మహా శివరాత్రి పర్వదినా ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి శివాలయాకు పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది కూడా సంప్రదాయాన్ని కొనసాగించారు. తలకోన శ్రీసిద్ధేశ్వర స్వామి ఆలయాన్ని శుక్రవారం ఉదయం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. తిరుపతి నుంచి తలకోన చేరుకున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబ సభ్యులకు ఆలయ పాలక మండలి సభ్యులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయం నుంచి తీసుకు వెళ్లిన పట్టువస్త్రాలను స్వామివారికి అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు స్వామి, అమ్మవార్ల దర్శనం చేయించారు. ఆ తర్వాత ఆలయ ముఖ మండపంలో వేద పండితులు ఆశీర్వచనం అందించి స్వామివారి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం ఆలయం వెలుపలకు వచ్చిన ఎమ్మెల్యే చెవిరెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి అక్కడి మహిళలు భక్తితో తయారు చేసుకుని వచ్చిన ప్రసాదాలు ఇవ్వడంతో ఆనందంగా స్వీకరించారు.

ప్రముఖ శివాలయాల్లో ప్రత్యేక పూజలు

చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రముఖ శివాలయాలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు సారె సమర్పణ చేసి ప్రత్యేక పూజలు చేసుకున్నారు. తలకోన శ్రీసిద్ధేశ్వర స్వామి దర్శనం తర్వాత ఎమ్మెల్యే చెవిరెడ్డి చంద్రగిరి మండలం శేషాపురం వద్ద వెలసిన శ్రీశేషాచల లింగేశ్వర స్వామి ఆలయం, చంద్రగిరి శ్రీ శ్యామలాంబ సమేత మల్లీశ్వర స్వామి ఆలయం, నాగాలమ్మ గుడి, తొండవాడ శ్రీ అగస్త్యేశ్వర స్వామి ఆలయం, రామచంద్రాపురం మండలం బొప్పరాజు పల్లి వద్ద జంబుకేశ్వర ఆలయం, తిరుపతి రూరల్ మండలం పరిధిలోని అవిలాల, యోగి మల్లవరం పరాశరేశ్వర స్వామి ఆలయాలను దర్శించి శివారాధన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి దంపతులకు ఆయా ఆలయ కమిటీ పెద్దలు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.

తిరుపతి రూరల్ మండలంలో...

మహా శివరాత్రి వేడుకలు చంద్రగిరి నియోజకవర్గంలో అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి శైవ క్షేత్రాలను దర్శించారు. కై లాసనాథ మనసా స్మరామి అంటూ పట్టు వస్త్రాలను సమర్పించారు. వేకువజామున తలకోన శ్రీసిద్ధేశ్వర స్వామి ఆలయాన్ని కుటుంబ సమేతంగా వెళ్లి దర్శించారు. అనంతరం తిరుపతి రూరల్ మండల పరిధిలో పైడిపల్లి లింగేశ్వర స్వామి, సి.గొల్లపల్లిలో ప్రసన్న పార్వతి సమేత శ్రీ నీలకంఠేశ్వర స్వామిని, మల్లంగుంట శ్రీరామ నందీశ్వర స్వామిని, చిగురువాడ స్వర్ణముఖి శివాలయం, దుర్గ సముద్రంలో స్వయంభూ నాగలింగేశ్వర స్వామిని, సాయినగర్‌లలో వెలసిన శివాలయాలను దర్శించారు. అంతకుముందు పట్టు వస్త్రాలతో ఆలయాలకు చేరుకున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ఆలయ నిర్వహకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. దర్శన ఏర్పాట్లు చేశారు. హర హర మహాదేవ శంభో శంకరా అంటూ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి శివనామస్మరణతో స్వామివారిని దర్శించుకున్నారు. రామచంద్రాపురం మండలంలో అడపారెడ్డి పల్లిలో, రాయల చెరువు కట్ట వద్ద, గంగిరెడ్డి పల్లిలోని శివాలయాలకు పట్టు వస్త్రాలు సమర్పించిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి స్వామి అమ్మవార్లను దర్శించారు. తిరుపతి రూరల్, రామచంద్రాపురం మండలాల్లో అలంకరణలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన శైవక్షేత్రాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. ఆలయాల్లో భక్తుల ఆధ్యాత్మిక సందడి నెలకొంది. పలు ఆలయాల్లో ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయాల నిర్వహకులు ఏర్పాట్లు చేశారు.

మైక్ సెట్ లు అందజేత...

తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సందర్శించిన శివాలయాలకు రూ.30 వేలు విలువ చేసే మైక్‌సెట్‌లను అందజేశారు. పల్లెల్లో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించడమే కాకుండా భక్తితత్వాన్ని అలవర్చేందుకు శ్రీకారం చుట్టామని తెలిపారు. మైక్‌సెట్‌లు అందుకున్న ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

యోగా ఆశ్రమం ప్రారంభం

పైడిపల్లిలో మాస్టర్ సీవీవీ యోగా ఆశ్రమం భవన ప్రారంభోత్సవానికి తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరయ్యారు. కుల, మత, లింగ వివక్ష లేకుండా యోగాభ్యాసం చేయబడుతుండడం గొప్ప విషయంగా మోహిత్‌రెడ్డి అభివర్ణించారు. ఆరోగ్య పరిరక్షణకు యోగా దోహదం చేస్తుందన్నారు. ఆశ్రమం మేనేజింగ్ డైరెక్టర్ సరోజినీ, నిర్వహకులు లక్ష్మీమూర్తి, శ్రీనివాస చార్యులు, వైస్ ఎంపీపీ విడుదల మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





దుర్గసముద్రం వద్ద పట్టువస్త్రాలను తీసుకువస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, మల్లంగుంట శివాలయంలో ప్రత్యేక పూజలు



అడపారెడ్డిపల్లి శివాలయానికి మైక్‌సెట్ వితరణ చేస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

భక్తి శ్రద్ధలతో మహా శివరాత్రి

పాకాల: మండలంలోని అన్ని శివాలయాల్లో భక్తిశ్రద్ధలతో మహా శివరాత్రి పండగను నిర్వహించారు. శుక్రవారం శంఖంపల్లిలో ఈశ్వరకొండపై వెలసిన చంద్రమౌళీశ్వరస్వామి దేవాలయంలో శివపార్వతులకు ఆలయ అర్చకుడు కృష్ణయ్య, చెన్నుగారిపల్లి గ్రామంలోని నూతనంగా నిర్మించిన శివలాయంలో ఆలయ నిర్వాహక అర్చకుడు సంపూర్ణంపిళ్లైలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆదినపల్లికి గ్రామానికి చెందిన లక్ష్మయ్య కుమారుడు సత్యనారయణ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని సూరినేనివారిపల్లి, మణిపిరెడ్డిపల్లి, గాంధీనగర్ గుట్టపై వెలసిన శివాలయంలో కూడా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



ఈశ్వరకొండపై ప్రత్యేక పూజలందుకున్న శివుడు



చెన్నుగారిపల్లి శివాలయంలో అలంకరణలో శివుడు

వైభవంగా కల్యాణ వెంకన్న చక్రస్నానం



ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తున్న అర్చకులు



చక్రత్తాళ్వార్‌కు చక్రస్నానం నిర్వహిస్తున్న వేద పండితులు

- తిరుచ్చి వాహనంపై వెంకన్న విహారం
- రాత్రి ధ్వజావరోహణంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు

చంద్రగిరి: శ్రీనివాస మంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వర స్వామివారి చక్రస్నాన కార్యక్రమం కనుల పండువగా నిర్వహించారు. శ్రీనివాస మంగాపురంలో వెలసిన కల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు అయిన శుక్రవారం శ్రీదేవి, భూదేవి సమేతంగా ఉదయం 6 నుంచి 7 గంటల వరకు స్వామివారికి పల్లకీ ఉత్సవం నిర్వహిహించారు. అంతక ముందు ఆలయంలో మూలవిరాట్‌ను సుప్రభాత సేవతో మేల్కొలిపి, నిత్యకైంకర్యాలను నిర్వహించారు. తదుపరి 8 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేతంగా స్వామి వారు ఆలయ పుష్కరిణి వద్దకు చేరుకున్నా రు. 8.30 నుంచి 9.30గంటల వరకు ఉత్సవర్లతోపాటు చక్రతాళ్వార్లకు ఆలయ అర్చకులు వైఖానస ఆగమోక్తంగా ఫల, పుష్ప, సుగంధ, పన్నీటి సుగంధ ద్రవ్యాలతో స్నపన తిరుమంజన కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. స్నపన తిరుమంజనం అనంతరం 9.45 నుంచి 10 గంటల మధ్య ప్రధాన ఘట్టమైన చక్రస్నాన కార్యక్రమాన్ని వేడుక గా నిర్వహించారు. చక్రస్నానం సందర్భంగా ఆలయ పుష్కరిణిలో స్నానమాచరిస్తే సకల పాపాలు తొలగుతాయని భక్తుల విశ్వాసం. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి పుష్కరిణిలో స్నానమాచరించారు. తదుపరి సాయంత్రం మరోసారి శ్రీనివాసుడు సతీసమేతంగా తిరుచ్చి వాహనంపై ఆశీనులై మాడవీధుల్లో విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు. రాత్రి సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు అర్చకులు వేదఘోషల తో, మంత్రోచ్చారణల మధ్య ధ్వజావరోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో కల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ గోపినాథ్, సూపరింటెండెంట్లు చెంగల్రాయులు, వెంకటస్వామి, ఆలయ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, అర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్ పాల్గొన్నారు.




పుష్కరిణిలో స్నానమాచరిస్తున్న భక్తులు

కిక్కిరిసిన శివాలయాలు



రుద్రుడి అవతారంలో దర్శనమిస్తున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామివారు



ప్రత్యేక అలంకరణలో దర్శమిస్తున్న శ్రీశ్యామలాంబ సమేత మల్లేశ్వర స్వామివారు



ప్రత్యేక అలంకరణలో శ్రీఆనందవల్లీ దేవి

– ఆలయాలకు పోటెత్తిన భక్తజనం

చంద్రగిరి: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండల వ్యాప్తంగా శుక్రవారం శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మండల పరిధిలోని తొండవాడ స్వర్ణముఖి నది ఒడ్డున వెలసిన శ్రీఅగస్త్యేశ్వర స్వామివారి (ముక్కోటి) ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా తెల్లవారుజామున 1.30 గంటలకు ఆలయ ఆవరణలోని అగస్త్య మహామునికి అభిషేక సేవను నిర్వహించారు. అనంతరం 2.30 గంటలకు మూలవిరాట్‌తోపాటు అమ్మవారికి రుద్రాభిషేకం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రుడు అవతారంలో ఉన్న శివయ్యను దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. తిరిగి రాత్రి స్వామి, అమ్మవార్లు పురవీధుల్లో నంది వాహనంపై ఊరేగారు. భక్తుల తాకిడి అధికం కావడంతో సీఐ రామయ్య నేతృత్వంలో పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎప్పటికప్పుడు పరిస్థితిన సమీక్షించారు. అదే విధంగా చంద్రగిరి కొత్తపేటలో వెలసిన శ్రీశ్యామలాంబ సమేత మల్లేశ్వర స్వామి (పుట్టాలమ్మ) ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి మహాన్యాస పూర్వక రుద్రాభిషేక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకుడు శివకుమార్‌శర్మ రుద్ర హోమం నిర్వహించారు.

తిరుచానూరులో...

తిరుచానూరులో వెలసిన శ్రీపరాశరేశ్వర స్వామివారి ఆలయంలో శివరాత్రి వేడుకలను వైభవంగా నిర్వహించారు. భక్తులు తాకిడిని దృష్టిలో ఉంచుకుని ఆలయ చైర్మన్ శ్రీధర్‌రెడ్డి ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దర్శన ఏర్పాట్లను చేశారు. రుష్ ఆసుపత్రి సహకారంతో భక్తుల సౌకర్యార్థం ఆలయ ఆవరణలో ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం రాత్రి 10 నుంచి 4 పర్యాయాలు స్వామివారికి అభిషేక కార్యక్రమాలు ఉంటాయని, శనివారం ఉదయం అన్నదానం, ఆదివారం స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. భక్తులకు మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించిన చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



విశేషాలంకరణలో శ్రీభీమేశ్వర స్వామి

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు మండలంలోని శివాలయాల్లో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రత్యేక పూజలు చేపట్టారు. మండలంలోని చిన్నగొట్టిగల్లులో వెలసిన శ్రీ మాణిక్యాంబ దేవి సమేత భీమేశ్వర స్వామి, నెమిలిగుండ్ల శివాలయం, బండకొండ శ్రీసిద్దేశ్వరస్వామి, కొమ్మిశెట్టివారిపల్లె గ్రామంలోని శ్రీసిద్దేశ్వరస్వామి, తుమ్మచేనుపల్లె గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.



స్వామివారి దర్శనం కోసం క్యూలైన్‌లలో పోటెత్తిన భక్తులు



భక్తులతో కిక్కిరిసిన యోగిమల్లవరం శ్రీపరాశరేశ్వర స్వామివారి ఆలయం



ప్రత్యేక క్యూలైన్‌లను పర్యవేక్షిస్తున్న ఆలయ చైర్మన్ శ్రీధర్‌రెడ్డి

దళితులపై టీడీపీ నాయకుల దాడి

- దాడిలో గాయపడిన మనోహర్, యోగేష్
- మనోహర్ తలపై గాజు బాటిల్‌తో దాడి

పాకాల: దళితులపై అగ్రకులాలకు చెందిన టీడీపీ నాయకులు దాడి చేసిన సంఘటన శుక్రవారం మండలంలోని నేంద్రగుంట వద్ద చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల మేరకు పంటపల్లి పంచాయతీ దేశిరెడ్డిపల్లి దళితవాడకు చెందిన మనోహర్, యోగేష్‌లు తమ ఆవు, దూడ దారి తప్పడంతో వెతుక్కుంటూ నేంద్రగుంట చెరువు వద్ద, సమీపంలో వెతుకుతున్నారు. నేంద్రగుంటకు చెందిన టీడీపీ నాయకులు బాలనగేష్‌నాయుడు, నాదమునినాయుడు, ధరణి నాయుడు వీరిపై దాడికి పాల్పడ్డారు. తమ ప్రాంతంలో మీకు ఏమి పని అంటూ కులం పేరుతో విచక్షణారహితంగా దూషిస్తూ దాడికి తెగబడ్డారు. అంతటితో ఆగకుండా మనోహర్ తలపై గాజు సీసాతో గట్టిగా కొట్టడంతో అతని తలకు 8 కుట్లు పడ్డాయి. యోగేష్ గాయాలతో బయటపడ్డాడు. బాధితులు స్థానిక పోలీసులను ఆశ్రయించారు. ఘటనకు సంబంధించిన పూర్తి విషయాలు తెలియాల్సి ఉంది.



దాడిలో గాయపడిన దళిత యువకుడు మనోహర్